# మార్చ్, 2017 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

❖ ఆయిల్ పాం మొక్కలను రెండు అడుగుల పొడవు, వెడల్పు మరియు లోతు తీసిన గుంటల్లో నాటుకోవాలి.

❖ ఆయిల్ పాం మొక్క నాటేటప్పుడు గుంటలోని మట్టిలో 400 గ్రా.ల సింగిల్ సూపర్ ఫోస్ఫేట్, 50 గ్రా.ల ఫోరేట్ మరియు ఒక తట్టడు పేడ ఎరువు కలిపిన పిదప మొక్క నాటుకోవాలి.

❖ నర్సరీ నుండి రవాణా చేసిన ఆయిల్ పాం మొక్కలను పొలములో వెంటనే నాటుకోవాలి. రోజుల తరబడి నాటకుండా నిల్వ చేయరాదు.

❖ మొక్క నాటిన వెంటనే మొక్క చుట్టూ ఒక మీటరు వెడల్పు పాదులు చేసి చాలినంత నీరందించాలి. అన్ని చెట్ల పాదులు ఒకే కాలువ ద్వారా కలపకుండా, ఒక్కొక్క చెట్టు పాదుకు ఉపకాలువ పెట్టి వాటి ద్వారా పెద్ద కాలువ నుండి నీరందివ్వాలి.

❖ ఆయిల్ పాం పాదు చుట్టూ మొదటి సంవత్సరం ఒక మీటరు, 2వ సం|| 2మీ, 3 సం|| ఆపై వయసున్న మొక్కలకు 3మీ వెడల్పులో తేమ తప్పనిసరిగా వుండే విధంగా నీరందించాలి.

❖ ఇసుక నేలల్లో, వేసవిలో ఆయిల్ పాం కు నీటితడులను ఎక్కువసార్లు తక్కువ పరిమాణంలో ఇవ్వాలి.